



"వెధవబస్సుల్లో, రైళ్లల్లో ఎందుకూ? ఖర్చులూ బోలెడన్ని అవుతాయి! చక్కగా మన కారులో వెళ్లండి హనీమూన్‌కు!" అంటున్న మామయ్య మాటలు వినగానే నా పంచప్రాణాలు ఒక్కసారిగా పైకెగిరి, తిరిగివచ్చాయి నాలోకి!

"మనిషికి తిండి, బట్ట లేకున్నా ఫర్వాలేదు. ఇల్లూ, వాకిలీ లేకున్నా ఏమీ మునిగిపోదు. కానీ మనిషికో కారు — అది తుక్కుదో, డొక్కుదో, మైళ్ల కొద్దీ మనుషులు నెట్టితే స్టార్టయ్యేదో, ఏదో ఒకటి, మొత్తంమీద ఓ కారు—మాత్రం ఉండితీరాలి!" అనే సిద్ధాంతం మా సీతాపతి మామయ్యది. అంచేతే ఆయనగారు ఉద్యోగంలో చేరిన కొత్తల్లో, పెళ్లయిన తొలిమోజుల్లో అప్పటి ధరలలో ఐదువేలు పెట్టి కారు కొన్నాడు... దానిరిపేర్లకై ఈ నాటికి దాదాపు పదిహేనువేలు ఖర్చు చేసిఉంటాడని ప్రతీతి. ఈవాడు దాన్ని ఐదు రూపాయలకు అమ్మదలుచుకున్నా, కొనేవాడు మాత్రం లేడని మామయ్యంటే గిట్టని వాళ్లు అంటూంటారట!

డ్రైవర్ రాములుకూ, మామయ్యకారుకూ అవి నా భావసంబంధం! డ్రైవర్‌గా శిక్షణ పొందటం పూర్తి కాగానే, లైసెన్స్ చేతపుచ్చుకుని రాములు, మామయ్యకారుకే డ్రైవర్‌గా కుదిరాడు! ఆనాటి నుండి ఈనాటి వరకూ రాములుకూ, కారుకూ ఎన్ని రిపేర్లు అయినా, స్థానచలనం మాత్రం కలగలేదు మరి! రాములుకు ఈ మధ్య బ్లడ్‌ప్రషర్ వచ్చింది! అయినా ఆ మాట ససేమిరా ఒప్పుకోడు రాములు!

రోడ్డుమీద కంచస్‌గా ఎడమవేపే కారు తోలుతున్నాననుకుని, కుడివేపు నడపటం, కుడివేపుకు "టరన్" తిప్పాలనే ప్రయత్నంతో, ఖచ్చితంగా ఎడమవేపు వీధిలోకి మళ్లించటం, చెత్తడబ్బాలూ వగైరా చిన్న చిన్న వాటిని సుమారుగా గుద్దేసి, ధీమాగా వెళ్లిపోవటం రాములుకు పరిపాటి కారుకూ అలవాటు అయిపోయింది! దూరాన ఓ ఫర్లాంగు దూరంలో ఆవో, దూడో, గేదో, మేకో, మనిషో కనిపించినట్లు తోచగానే, ఇక ఇక్కణ్నించే బ్రేకు తొక్కడం మొదలెట్టేస్తాడు హారన్‌తోబాటు అంతముందు శ్రద్ధ తీసుకుంటేగానీ ఈ కారు ఆగదు. . ఆగాక, అరమైలు దూరం నెడితేగానీ మరి కదలదు!

అయినా, రాములూ, కారు ఏ నాడూ ఏ మనిషినీ పొట్టన పెట్టుకోలేదు. అందుకు కారణం తను డ్రైవింగ్‌స్కిల్ అని రాములు చెప్పుకున్నా, కారునూ అభినందించక తప్పదు! మామయ్యగారి షెడ్డులోంచి కారు బయటకు తీసి, రాములు స్టార్ట్ చెయ్యటం ప్రారంభించగానే, ఆ దివ్యనాదం విని, ఆ వీధివారు



'ఓహో! సీతాపతిరావుగారికారు ఎక్కడికో బయల్దేరింది!' అనుకుని, వీధిలో పిల్లాజెల్లా లేకుండా జాగ్రత్త పడతారు! కారును ఆ వీధిమలుపు వరకూ నెట్టుకు రావడంతో, ఇక అక్కడ నిజంగా స్టార్ట్ అయిన బీభత్సనాదంతో పక్కవీధివారు, పైవీధివారూ, ట్రాఫిక్‌పోలీస్, యావన్మందీ కవాతు జవానుల్లా అటెన్షన్‌లో ఉండిపోతారు!

కారు తమని దాటిపోయాక, "హమ్మయ్య! ఈ రోజు మనం బ్రతికే ఉన్నాం!" అని కూడా సంతోష పడతారని వినికిడి. .!

మామయ్య పంచప్రాణాలలో, నాలుగు కారు లోనూ, ఒకటి ఆయనగారి కూతురు రాధలోనూ ఉంటాయి!

అంచేత మామయ్య, కొత్తగా అల్లుణ్ణయిన నాతో, మొదటినించీ మేనల్లుణ్ణి అయినవాణ్ణి అవటంచేత మా హనీమూన్ ట్రిప్‌కు తన స్వంతకారు ఉపయోగించుకోమని చెప్పాడు! పైగా అది నాకు బహుమతిగా ఇవ్వదల్చుకున్నాడట కూడాను!

"రాధా!" జాలిగా పిలిచాను.

"నాథా?" అంది రాధ.

"ఈ కారులో మన ప్రయాణం తప్పదా మరి?"

"అసలు ప్రయాణమే తప్పిస్తానంటూంది మా అమ్మ!"

గుండె గుభేలుమంది.

అదీ నిజమే!

ఉదయం, నేను పెరట్లోకి వెళ్లి వస్తూంటే, వంటింట్లో, అత్తయ్య గొంతుక తారస్థాయిలో వినిపిస్తూంది. మామయ్యతో అంటూంది ఆవిడగారు.

"హనీ అంటే తేనె, మూన్ అంటే చందమామ కాదామరి? ఎంత చదువురాని మొద్దునయినా, నేనూ సెకెండుఫారమ్ పాసయ్యాను లెండి ఆ కాలంలో! మరి ఆ తేనె, చందమామల కోసం ఎక్కడికో వెళ్లాలా? ఆ రెండూ ఇక్కడ లేవా? ఏదో కాలపు తీరు ఇలా తగలబడింది కాబట్టి, పెళ్ళయిన క్షణంనించీ అల్లుడూ, కూతురూ కిచకిచలూ, గుసగుసలూ సాగిస్తున్నా, చూచీచూడనట్లూరుకున్నాం! ఇక శోభనంకూడా కాకుండా, ఊరూరా తిరగనిస్తే మేమిటి? ఏ కడుపో, కాలో వస్తే, నలుగురూ నవ్విపోరూ?"

"ఎందుకూ నవ్వటం? కుర్రవాళ్ళు! వాళ్ల సరదాలు వాళ్లవి . . . ఊళ్లోవాళ్లు నవ్వటానికి అర్థం ఉండక్కర్లా! పెళ్లికాని వెధవలే కొల్లలుగా జంటలుగా తిరుగుతున్న ఈ రోజుల్లో, చక్కగా పెళ్లయిన మన రాధమ్మకూ, కృష్ణమూర్తికీ అడ్డు చెబుతావేమిటీ?" మామయ్య ప్రోత్సాహం లేకుంటే, రాధ సహకారం లభించకుంటే నా హనీమూన్‌ట్రిప్‌కు బండపడేదే!

"అవునా మరి? ఇక మాట్లాడకుండా ప్రయాణానికి సిద్ధమవండి!" రాధ మాటలతో తెప్పరిల్లాను!

పెద్ద పెద్ద సూట్‌కేసులు రెండు, బ్రహ్మాండ మయిన హోల్డాల్ ఒకటి డిక్‌లో పెట్టాడు మామయ్యనౌకరు వెంకన్న.

డిక్ మూసేస్తుండగా, "వెంకన్నా! ఈ పెట్టెకూడా పెట్టు!" అంటున్న అత్తయ్య మాటలతో తిరిగి చూశాను.

**కొందరికి అన్నీ అమరినా సుఖపడె యోగం ఉండదు. పరదాలమాటున సరదాలు తీర్చుకోవడం పాత పద్ధతి అని, వెన్నెల బాటలలో పరుగు తీస్తుండగా, చీకటి జీమూతాలు అడుగడుగున అడ్డుకుంటె, ఆ సుఖసారం, నిస్సారం అయిపోతుంది.**

భోషాణంలాటి ఇనపపెట్టె ఒకటి ఇద్దరు మనుషులసాయంతో వస్తూంది. 'కొంపతీసి, ఈవిడా బయలుదేరుతూందా ఏమిటి? కూతురికి నానుంచి ఏ కీడూ జరగకుండా కాపాడేందుకు?'

"రాధా ఏమిటిది? బ్రతికినంతకాలమూ మనం దేశాలుపట్టుకు తిరుగుతామనుకున్నావా? ఓ పదిహేను రోజుల్లో రామూ? ఈ సామానంతా ఏమిటే?" అన్నాను రాధవేపు చూస్తూ.

"అది నా పెట్టెకాదు."

"మరి నాదా?"

"ఊహూ! పక్కింటి మామ్మగారిది!"

తెల్లబోయాను.

"ఆవిడా వస్తూంది మనతో!"

"ఎందాకా?" అదిరిపడుతూ అడిగాను.

"మద్రాసుకూ, తిరపతికీ! పెద్దావిడ! బస్సులూ, రైళ్లూ ఎక్కి వెళ్లి చావవాయె! కారెలాగూ వెళుతూంది గదా అని, రాధకి కాస్త తోడుగానూ ఉంటుందని, నే నే రమ్మన్నాను కృష్ణా!" అత్తయ్య సమాధానంతో హతాశుణ్ణయిపోయాను!

"ఊఁ! మరి వర్జ్యం మొదలవకుండానే బయల్దేరటం మంచిదికాదూ?"

మామయ్య హెచ్చరింపుతో, కారులో వచ్చి కూర్చున్నాను రాధ పక్కనే!

"ఉండు నాయనా! పెద్దతనం . . . త్వరగా ఎక్కలేను!" పిడుగులు పడ్డట్టు మాట్లాడుతూ, కారు అవతలివేపు నుంచి, రోడ్డురోలర్‌లాటి పక్కింటి మామ్మగారు, ఒక చేత్తో మరచెంబు, మరోచేత్తో జపమాలా పట్టుకుని, టెనోపెల్ అద్వర్‌టైజ్‌మెంటు లాటి తెల్లనిమల్లు ధోవతితో వచ్చింది! కారు తలుపు తీసి పట్టుకున్నాడు రాములు. పర్వతంలా వచ్చిపడింది సీట్లో! కీచుమంటూ అరిచాను! బామ్మగారు కూర్చోవటంతో, రాధ నెట్టబడి, నా శరీరం కారుతలుపు కేసి ఒత్తబడింది.

"హమ్మయ్య! అమ్మడూ! సరిగా సర్దుకో! కూర్చోవమ్మా! అబ్బాయి కృష్ణమూర్తి ఏమిటే, అంత కొసకంటా జరిగాడూ? తలుపుగాని తెరుచుకుంటే కిందపడగలడు. జాగ్రత్త! కాస్త ఇవతంటా రమ్మను!" అంటూంది.

నిస్సహాయంగా నా వేపు చూచింది రాధ!

"ఇక పోనీవోయ్ రాములూ!" లోలోపల మండుతున్న కోపంతో గట్టిగా అరిచాను.

పవని నిర్మల ప్రభావతి

రాముడు స్టీరింగ్‌ముందు కూర్చున్నాడు! ఒకటి, రెండు. . . మూడు, పది నిముషాలయినా స్టార్టయ్యే సూచనలు కనిపించలేదు!

"మీరు కాస్త దిగి నెట్టండి సార్!" అన్నాడు రాములు నా కేసి చూస్తూ.

"మద్రాస్ వరకూ నెట్టనా?" కసిగా అరిచాను.

"అబ్బే ఎందుకండీ? అలా నాలుగు గజాలు పోయేసరికి స్టార్టవుతుంది. . ."

చుట్టుపక్కల ఇళ్ల మేడలమీద ఉన్న కాలేజీ కుర్రాళ్ళు, "ప్రేమయాత్ర కారు కదిలిందండోయ్!" అంటూ కేకలు పెడుతూంటే, పర్వతంలా కూర్చుని ఉన్న బామ్మగారితో సహా ఆ కారు నెట్టేసరికి, నా టెరిలిన్‌షర్టంతా నీళ్లలో ముంచినట్లయింది! ఎట్టకేలకు ఆ వీధి మలుపు తిరుగుతూండగా, అన్ని ఇళ్లల్లోవాళ్లూ, మమ్మల్నీ, మా కారునీ కుతూహలంగా చూస్తూఉండగా, మా కారు స్టార్టయింది!

"హమ్మయ్య!" అనుకుంటూ రాధకేసి చూడ బోయిన నాకు, రాధ తలమీదుగా, నా కేసి మిర్రి చూస్తున్న బామ్మగారి మిడిగుడ్లు డేంజర్‌లైట్స్‌లా కనిపించాయి ఆ క్షణంలో!

* * *

రైలుగేటు దాటబోతూ కీచుమంటూ ఆగింది కారు.

"ఏమయింది రాములూ?" ఆదుర్దాగా అడిగాను.

"ఏమీ కాలేదు బాబూ! అదుగో ఆ వచ్చేవాడు నా మేనల్లుడు చలపతి! మాంచికోడెల బేరగాడు! వాడి పక్కన వస్తున్నవాడు మా చలపతిస్నేహితుడంట! పేరు సత్యనారాయణ. ఏ నేల ఎట్లాంటిదో, అందులో ఏం పంటలు పండుతాయో ఖచ్చితంగా చెప్పగలడు! ఇద్దరూ మద్రాస్‌కు వస్తారట! ఎలాగూ మన కారు వెళుతూందిగదా, ముందుసీటు ఖాళీగా ఉందిగదా అని రమ్మన్నాను! తమరు ఒప్పుకుంటారనే సంగతి నాకు తెలుసు బాబూ, అంచేత తమర్ని అడగలేదు!"

నా చుట్టూరా తన మాటలతోనే వలపన్ని, ఇక నా అంగీకారంతో నిమిత్తం లేకుండా చలపతినీ, సత్యనారాయణనూ కారులోకి ఆహ్వానించాడు రాములు.

చలపతి బక్కపలచగా, పొడుగ్గా ఉన్నాడు! సత్యనారాయణ బుర్రమీసాలతో, గోచి కట్టు పంచతో దుక్కలా ఉన్నాడు. ఇద్దరూ రాములు పక్కన ముందుసీట్లో కూర్చున్నారు!

ఎలాగో నెట్టకుండా కారు స్టార్టయింది! దూరాన శ్రీ రంగనాయకస్వామి ఆలయ శిఖరాలు కనిపించి, మరుగౌతున్నాయి! 'శ్రీ రంగనాయకా! ఇంతమందితో కదులుతున్న మా హనీమూన్‌ట్రిప్ ఎలా సాగిస్తావో?' మనసులోనే భగవంతుణ్ణి ప్రార్థించాను.

"రాధా!" మెల్లిగా పిలిచాను.

"ఊఁ!"

బామ్మగారు జపమాల తిప్పుకుంటూ, బయటికి చూస్తూందన్న భరోసా రాగానే, మెల్లిగా రాధ నడుంచుట్టూరా చెయ్యి వేశాను.

"ఏమిటమ్మా రాధా? చెయ్యి వెనక్కి పెట్టుకున్నావు. వీపుగాని దురద పెడుతూందా? కాస్త రాయనా?"

షాక్ తిన్నట్టు చెయ్యి లాగేసుకున్నాను! బామ్మ బుర్ర బద్దలుగామా! ఈవిడికి స్పర్శజ్ఞానంకంటే

# జీవితం! ఓ జీవితం — డా॥ సి. నారాయణరెడ్డి

''జీవితం! ఓ జీవితం!
ఎక్కడున్నావ్?
ఎంతకూ కనిపించవు
ఏ వలలో చిక్కుకున్నావ్?''

''జిల్లేడు కొమ్మను పట్టుకుని
చల్లగా వేలాడుతున్నాను.
ఉమ్మెత్త పువ్వులో దాక్కుని
ఉచ్ఛ్వాసాలు కాపాడుకున్నాను.''

''ఏం? ఎందుకా దుర్గతి?
ఇంతమంది మనుషులు
ఇన్నికోట్ల మనసులు
మల్లెలకు వారసులు
మంచిగంధంలాంటి రసఋషులు
చంద్రబింబంనుంచి తెగిపడ్డ హిమరుక్కలు
సూర్యగోళంనుంచి ఊడిపడ్డ వెల్తురుముక్కలు
ఉండరుండగా ఎందుకా దుస్థితి?
ముళ్ళ జిల్లేళ్లను తోసేసి
పిచ్చి ఉమ్మెత్తలను వొదిలేసి
ఇలా రా! ఇలా రా!
ఇమిడిపో మనసైన మనసుల దండల్లో
ఎదురుచూస్తున్న మణిపూసల గుండెల్లో.''

జీవితం కిలుక్కున నవ్వింది.
జిల్లేడు కొమ్మనుంచి గబుక్కున దూకి
ఉమ్మెత్త పువ్వులోంచి పైకి ఎగబ్రాకి
ఉవ్వెత్తుగా ఇలా పలికింది.

''ఏం మనుషులు మీరు
తెనె పూసిన కత్తులు.
పైకి పత్తి విత్తులు
లోపల విషపు గిత్తులు.
జిల్లేడు చూడు —
అడగకుంటే అలా పడివుంటుంది.
అడిగితేనే కాదు; పొడిచినా పాలిస్తుంది.
ఉమ్మెత్త చూడు —
అడ్డమైన తుమ్మెదకోసం దిడ్డిదారి తెరవదు.
తన ఉనికి మరవదు.
పిచ్చి పువ్వని గేలిచేస్తున్నా స్వచ్ఛంగా
జీవిస్తుంది
అందుకే ఇవి నా నెలవులు.
నా శీలాన్ని కాపాడుకునే విలువల వలువలు.
జిల్లేడులాంటి ఉల్లం పెంచుకోండి
ఉమ్మెత్తలా ఉన్ముఖంగా ఉండండి.
అప్పుడు మిమ్మల్ని తప్పక ఆశ్రయిస్తాను.
మీ గుండెల్లో గూడుకట్టుకుని విశ్రమిస్తాను.''*

విశ్వసృష్టి ఉండేమో?

''ఊహూఁ! ఈ జాకెట్‌కు గుండీలు వెనక ఉన్నాయి మామ్మా! ఊడినట్లుంటే సరి చేసుకుంటున్నాను!'' అంది రాధ.

బయటచెట్లు పచ్చికపొలాలే పరిగెడుతున్నాయో, ఒంటపొలాలే ఉన్నాయో, నా దృష్టికి ఆనటం లేదు!

ముందు సీట్లో కూర్చుని ఉన్న సత్యనారాయణ నోరు నొప్పెట్టేలా వాగేస్తున్నాడు.

''పచ్చివెడీ, అడ్డమైన గడ్డితిని డబ్బు సంపాదిస్తామా? తీరా గవర్నమెంటు ఇన్‌కంటాక్స్ వస్తుంటుంది! అదయినా కాస్త కూస్తానా? రూపాయకు పద్నాలుగణాల ప్రకారం! ఇక సంపాదించుకొన్నవాడికి మిగిలేదిచేదేమిటి? నా బొంద? అందుకని బంగారంగా మార్చుకొందామంటే, అదీ నల్లేసిరుకు దొరుకుతూంది. వడ్డీ నష్టమూ ఆయే! అందుకని, సగానికి సగం డబ్బుతో భూములు కొనేస్తున్నాను. వందలకొద్దీ ఎకరాలు, ఏదో ఓ నేలలో కొని, 'నా ఆదాయం ఆ భూమిమీద వస్తూందయ్యా స్వామీ!' అన్నామంటే, చాలు, ఇక ఇన్‌కంటాక్స్ గొడవలుండవు! ఆ భూమిలో ఊదరో పండిస్తున్నామో, పొగాకే వేశామో గవర్నమెంటుకి అక్కర్లేదు! అంచేత ఇదే మేలు. . .!''

''అవునవును . . .'' రాములు తల ఊపాడు . . . వెంటనే ''నాకూ ఓ పదెకరాలు చూచి పెట్టరాదూ చౌకలో సత్యనారాయణా?'' అన్నాడు.

''చూదాంలే!''

చలపతి కిసుక్కున నవ్వాడు.

''ఎందుకూ నవ్వటం?'' సత్యనారాయణ కోపంగా అడిగాడు.

''మీ ఆలోచనలకి! కోట్లు సంపాదించినవారంతా ఇప్పుడు భూమి కొనటానికి ఎగబడుతున్నారా పన్ను ఎగగొట్టటానికి? మరో పదేళ్లు పోయేసరికి అలాటి వారికి ఒక్కొక్కరికీ పదివేల ఎకరాల వరకూ ఉంటాయా? అప్పుడు తిక్క తెలుసుకుని, గవర్నమెంటు ఈ ఇన్‌కంటాక్స్ ఆ భూములమీద వేస్తుంది. . . అప్పుడేం చేస్తారు?''

క్షణకాలం సత్యనారాయణ గుడ్లు తేలవేశాడు.

''అంతేనంటావా?'' భయంగా అడిగాడు.

''ఊఁ!''

''మరేం చెయ్యాలంటావ్?'' సలహాకై అడిగాడు సత్యనారాయణ.

''హాయిగా కోడెల బేరం చెయ్యి! చరాస్తిమీద పన్ను వెయ్యదుగా గవర్నమెంటు?''

''నీ మొహంలా ఉంది నీ సలహా నువ్వూనూ! ఓ వంద కోడెలు ఓ లక్ష రూపాయలుపెట్టి కొనగానే, ఏ రోగమో వచ్చి అవి కాస్తా గుటుక్కుమంటే ఇక లాభం వచ్చేదేమిటి?'' వెటకారంగా అన్నాడు సత్యనారాయణ. ''నిజం'' అంటూ వంతపాడాడు రాములు!

చలపతికి ఒళ్లు మండినట్లుంది.

''కూర్చున్నపళంగా నువ్వు గుటుక్కుమంటే?''

ఫక్కున నవ్వాం నేనూ రాధా!

''మామా! కాదావు!'' హఠాత్తుగా తేలు కుట్టినవాడిలా గావుకేక పెట్టాడు చలపతి!

సడన్ బ్రేక్ వెయ్యటంతో, ముందు సీటుకు ముఖం కొట్టుకుని బొప్పికట్టింది నాకు! బామ్మగారి మరచెంబు రాధ పాదాల్ని పచ్చడి చేసేసింది! బామ్మగారు సీటుకింద చతికిల పడ్డారు.

''చచ్చాన్రా నాయనోయ్! నడుములు విరిగి పోయాయి! కారు పడిపోయిందా? రాధా! రాధమ్మా? బాగున్నావా తల్లీ? అబ్బాయి కిందపడలేదు గదా? రాములు బతికున్నాడా? చలపతి, సత్యనారాయణలు పచ్చడి కాలేదు గదా?'' బామ్మగారు ఎవరో చచ్చినట్లు అరుస్తూంది.

''ఎందుకలా కేకలేస్తారు? ఏమీ కాలేదు! సడన్ బ్రేక్ వెయ్యటం వల్ల, యథాతథంగా ఉన్నాం కాబట్టి, కాస్త కుదుపు తిన్నాం. అంతే! లేవండి!'' వినుక్కుంటూ, ఆవిడ చెరోచెక్కా. పుచ్చుకు లేవనెత్తి సీట్లో పడేశాం నేనూ రాధా,

''ఏమయిందిరా చలపతీ?''

రాములు ఆదుర్దాగా అడిగాడు.

''అట్లాచూడు. . ఆ కోడె!''

[illegible] వారగా!

"అంతే?" చిరాగ్గా చూశాడు సత్యనారాయణ.

"నా చేతిలో ఇప్పుడు డబ్బులేదు గానీ, ఉంటే వెయ్యి రూపాయలైనా పోసి కొనేద్దునా కోడెను! సుళ్ళూగిళ్ళూ ఏమీలేవు! మచ్చలూ, బొచ్చలూ లేవు! బాగా మేసి, ఏ ఎనుములఫారంలో ఐదువేలకు అమ్మేద్దును!"

"బాగుంది వరస! ఇందుకేనా కారు ఆపమంటా?" రాములు విసుక్కున్నాడు

"ఊఁ! కోడెల బేరగాడన్నాక, ఎక్కడే గొడ్డు కనిపించినా పరీక్షించి చూడట్లూ? తీరా ఏ సుడిదానో పట్టుకుపోతే, సొమ్మూ పోతుంది, ఇల్లూ గుల్లవుతుంది!" కారులో కూర్చుంటూ అన్నాడు చలపతి!

"చేతిలో డబ్బుండి కొనేవాడు రాదూ అవన్నీ చూసుకొనేది? ఇప్పుడెలా? శక్తి కొద్దీ బ్రేకులు తొక్కేశానా? ఓ పట్నాన స్టార్టవదీ కారు! దిగి నెట్టండి!"

చలపతి, సత్యనారాయణ, నేనూ నెట్టాం! ఫర్లాంగు దూరం పోయాక కారు స్టార్టయ్యింది!

"రాధా!"

కునికిపాట్లు పడుతున్న బామ్మగారికి వినిపించనంతటి సన్నని స్వరంతో పిలిచాను.

ఏమిటన్నట్లు కళ్ళతోనే ప్రశ్నించింది రాధ. దగ్గరగా ఉన్న రాధ బుగ్గని, పెదవులతో అందుకోబోయాను.

"అబ్బాఁ!"

గబుక్కున బయటికి పెట్టాను తల.

"ఇక్కడికి సింహాచలం ఎన్నిమైళ్ళుంటుందంటావ్?" బామ్మగారు అడుగుతూంది.

"నా పిండాకూడన్నిమైళ్ళు!"

"అయ్యో, అవేం మాటలూ? తెలుసేమోననుకుని అడిగాను. . తెలియదంటే పోలా?" రుసరుసలాడుతూ మళ్ళీ అర్ధనిమీలితనేత్రాలతో జపమాల తిప్పుకుంటూంది.

ఆ జపమాల ఒడిసి పీక్కుని, బయటికి విసిరి పారేద్దామనిపించింది క్షణంలో!

వెంకటగిరి దగ్గర పడుతూంది! హఠాత్తుగా మెరుపులాటి ఆలోచన వచ్చింది! ముందుగా తిరుపతికే వెడితే? తిరుపతిలో బామ్మగారి మనవడొకడు కంటిడాక్టరుగా ఉన్నాడని మాటలసందర్భంలో చెప్పింది! ఆయనగారి కీవిణ్ణి తగిలించి, ఎలాగో, చలపతి సత్యనారాయణలకి కూడా సర్ది చెప్పి, ఏడు కొండలవాణ్ణి దర్శించుకుని, హాయిగా నేనూ, రాధా మద్రాస్, కంచి. . అన్నీ చుట్టిరావచ్చు. . దాంపత్యజీవితం ఆరంభించే ముందు, తిరుపతి వెంకన్నను దర్శించుకున్నట్లూ అవుతుంది, ఈ శనిదేవతల్ని విరగడ చేసుకున్నట్లూ అవుతుంది!

"రాములూ! ముందు తిరుపతి వెడదాం. . తరవాతే మద్రాస్!" అన్నాను గట్టిగా.

"అలాగే బాబూ!"

"మద్రాస్. . కంచి తరవాత?" మెల్లిగా నా చెవిలో అడిగింది రాధ.



తఖిలీతోనే....

ఫోటో—సి. ఎస్. రావు (భోపాల్)

"కామకోటి!" రాధవేపు మత్తుగా చూస్తూ అన్నాను.

"కామకోటి ఏమిటి?" కిలకిల నవ్వింది.

"అదే కోటి కోరికలు!" రాధచెవిలో చెప్పాను.

"ఏమిటి బాబూ? ధనుష్కోటి అంటున్నావ్? అక్కడికి కూడా వెడతారా?"

చప్పున నోరు నొక్కుకున్నాను. "ఊఁ!" అంటే 'నేనూ వస్తా' నంటుందేమో?

దిగువ తిరుపతిలో, దేవస్థానం సత్రం ముందు కారు ఆపాడు రాములు!

"మేం ఇక్కడ గోవిందరాజస్వామినీ వగైరాలను దర్శించుకుని మెల్లిగా వస్తాం. మీరీలోగా బోలెడన్ని బస్సులు పైకి వెడుతున్నాయి! పెందరాళే మీ మనవణ్ణి కలుసుకోవచ్చు!" అన్నాను బామ్మగారితో.

"అయ్యో! నాకు మాత్రం ఏమంత రాచకార్యాలు మునిగిపోతున్నాయి గనక? ఈ పాపిష్ఠి కళ్ళతో, నేనూ ఆ స్వామిని చూస్తాను!"

రెండు చేతులూ నెత్తిన వేసుకుని మొత్తుకున్నాను! అదే స్థితిలో రాధ, తన చేతివేళ్ళను జుత్తులోకి పోనిచ్చి, సుతారంగా సర్దుకుంటూంది!

"ముందుగా, కాస్త టిఫినూ, కాఫీ పుచ్చుకు వస్తాం కాంటీన్‌లో! మీ కెలాగూ మడీ, ఆచారమూ నాయె!" అన్నాను. ఆ కాస్సేపయినా, రాధతో కబుర్లు చెప్పుకుంటూ కాంటీన్‌లో కూర్చోవచ్చనే ఉద్దేశ్యంతో!

"అబ్బెబ్బే! ఆ పట్టింపేమీ లేదు నాకు యాత్రల సమయంలో మడీ, ఆచారం అంటూ నీలిగితే ఎలా? పదండి వెడదాం!" దూరాన కనిపిస్తున్న వెంకటాద్రికేసి చూశాను. "హే! వెంకటాచలపతీ! మా ఖర్మ ఇంతేనా?" అనుకున్నాను లోలోపల

"నాకు ఆకలి కావటంలేదు!" నా వేపు చూస్తూ మెల్లిగా గొణిగింది రాధ.

"నాకూ కడుపు నిండే ఉంది!" అన్నాను

"మరి నాకేనా ఆకలివేస్త?" అంది బామ్మగారు బోళబోళ గులకరాళ్ళు నీళ్ళల్లో దిమ్మరించినట్లు నవ్వుతూ.

"రాములూ!"

చుట్టూ చూశాను చూడముచ్చటైన దృశ్యం కంటపడింది! ఎవరో ఇద్దరు ముగ్గురు టాక్సీడ్రైవర్లను పోగుచేసుకుని ఓ చెట్టుకింద పులిజూదం ఆడుతున్నాడు రాములు. రిక్షావాళ్ళు, టాక్సీడ్రైవర్లు, బస్సు కండక్టర్లు, తమ స్వజాతీయుల్ని పోల్చినంత త్వరగా, స్నేహం కలిపినంత త్వరగా మన ప్రవాసాంధ్రుల్ని కూడా గుర్తుపట్టలేం మనం!

ఎవరో ఆసామీతో, మాట కలిపి, ఇక్కడేదైనా చవకలో భూమి దొరుకుతుందేమో అచూకీ తీస్తున్నాడు సత్యనారాయణ.

చలపతికోసం చూశాను. దూరాన, రోడ్డువారగా, చెత్తడబ్బా దగ్గిర పళ్లతొక్కలూ, పుల్లాకులూ, గడ్డీ, గాదం తింటూన్న ఓ తెల్లఆవు చిన్నదూడను పరిశీలనగా చూస్తున్నాడు. తోక మొదలు, కొమ్ముల వరకూ పరిశీలనగా చూచి, ఏమనుకున్నాడో మరి, ఆవుతోకమీద చెయ్యి వేశాడు చలపతి! అంతే! వెనకకాళ్లతో ఝాడించిందా ఆవు! దేవస్థానంసత్రం గోడదగ్గిర పడ్డాడు చలపతి!

తెలుగులో తమిళంలో, ఎన్నో గొంతుకలు, నవ్వులూ, సలహాలూ, సానుభూతులూ కురిపిస్తున్నాయి.

చికాకుగా రాధకేసి చూశాను.

"త్వరగా రాములును పిలవండి. కొండపైకి చేరదాం!" అంది. ఆ మాటలో 'ఈ మామ్మగారిని ఆవిడ మనవడి దగ్గిర పారేద్దాం త్వరగా!' అనేధ్వని ఉంది. నాకూ అదే మేలుగా తోస్తోంది! చలపతి సత్యనారాయణలను వదిలించుకోవటానికి కూడా ఇదే తరుణం!

"రాములూ!" దగ్గిరగా వెళ్లి, గట్టిగా అరిచాను.

"వస్తున్నా బాబూ! చూశారా? ఒక్క పదిహేను నిమిషాల్లో నాలుగు రూపాయలు గెల్చుకున్నాను!" సంతోషంగా గుప్పిని చూపిస్తూ అన్నాడు.

"పద, త్వరగా" అరిచాను.

"చలపతి, సత్యనారాయణ!" ప్రశ్నార్థకంగా నా వేపు చూశాడు.

"వాళ్లిద్దరూ ఇక్కడ తోడేలూ, భూమీ బేరం చేస్తున్నారుటలే! రేపు వెళతారుట!" అబద్ధం ఆడాను.

"బాబ్బాబు! నీకు పుణ్యమాయె! ముందుసీటు ఖాళీగా ఉందిగా? అక్కడ కూర్చో! ఒక్కలాగే ఇరుక్కుని కూర్చోవటంతో కాళ్లు దూలాల్లా వాచిపోయాయి నాకు!" అంది బామ్మగారు. అనడమేమిటి? వెనకసీట్లో రాధకి కొద్దిగా సీటుంచి, మిగతాదంతా ఆక్రమించేసుకుంది!

'ఓ దెయ్యమా! ఇంకెంత సేపులే? పైకి చేరగానే నిన్ను వదిలించేస్తాను!' అనుకున్నాను లోలోపల. .

"బామ్మగారూ! మీ మనవడి అడ్రస్ చెప్పండి. మిమ్మల్ని దిగవిడుస్తాం!" అన్నాను సంతోషంగా.

బామ్మగారు చెప్పింది. "డాక్టర్ నరహరిరావు, స్పెషలిస్ట్! అనే బోర్డుమీద పెద్దకన్నుబొమ్మ కూడా వేసి ఉంది."

కారు అక్కడికి చేరగానే "దిగండి బామ్మగారూ!" అన్నాను.

"మీరూ దిగండి నాయనా!" అంది బామ్మగారు.

"మేమెందుకూ?"

"మావాణ్ణి పరిచయం చేసుకువెడుదురుగాని!" రెక్క పుచ్చుకుని రాధను లాక్కువెళుతూ అంది బామ్మగారు. తప్పనిసరిగా దిగాను.

వరండాలో పేముకుర్చీల్లో కూర్చోమని మాకు చెప్పి "నరహరీ! ఒరేయ్! నరహరీ!" అంటూ అరుచుకుంటూ లోపలికి వెళ్లింది బామ్మగారు.

"హమ్మయ్య! పీడ వదిలింది. . ఇక్కణ్ణించి త్వరగా బయటపడ్డామంటే, హాయిగా కాటేజీలో పడతాం! రాత్రికి ఎంచక్కా కబుర్లు చెప్పుకుంటూ . . ." మెల్లిగా రాధతో అంటున్న నా మాట ఇంకా పూర్తి కాలేదు.

స్ప్రింగ్ కర్టెన్ లాక్కుని, ఓ ముప్పై ఐదు సంవత్సరాలుండగల డాక్టరు నరహరిగారు బయటికి వచ్చాడు. . . వస్తూనే, మేకపిల్లమీదికి లంఘించే ఆకలిగొన్న పులిలా, నా దగ్గిరికి దూకి, నా కళ్లకింద తన చూపుడువేళ్లు పెట్టి, నా కళ్లు పెద్దవిచేసి, తన కళ్లు పెద్దవి చేసుకుని, నా కళ్లల్లోకి చూస్తూ

"ఏమిటి కేస్? ఎప్పటినించి కళ్లు కనిపించటం లేదు మీకు? షార్ట్‌సైటా? లాంగ్‌సైటా? ఐమీన్, దూరపు వస్తువులు కనిపించవా? దగ్గిర వస్తువులు కనిపించవా? మనుషులూ, బొమ్మలూ వగైరా బూజరగా, అలికివేసినట్లు కనిపిస్తాయా?" అని గుక్క తిప్పుకోకుండా ఆయనగారలా ప్రశ్నలవర్షం కురిపిస్తూ, నా కళ్లు పోయేలా, కళ్లల్లోకి చూస్తుంటే, నాకు క్షణకాలం ఏమీ తోచలేదు.

"డార్క్‌రూంలోకి రండి చూస్తాను!" నా జబ్బ పట్టుకుని లేవదీశాడు.

ఇంతలో బామ్మగారు దూసుకు వచ్చింది.

"నరహరీ! ఆ అబ్బాయికి కళ్లజబ్బు లేదురా" అంది.

"అయితే ఆవిడకా? ఐయామ్ సారీ. . . మిస్టర్" అంటూ రాధవేపు దూకబోతున్న నరహరిని, నా శక్తి అంతా కూడగట్టుకుని ఆపాను.

"మా ఇద్దరికీ కళ్లజబ్బులు లేవండీ!" అంటూ అరిచాను.

"అబ్బబ్బ! నీ హడావిడి నీదిరా నరహరీ! చెప్పేమాట వినిపించుకోవు! వాళ్లిద్దరూ నన్ను వారి కారులో ఇక్కడికి తెచ్చారు. అబ్బాయి కృష్ణమూర్తి, అమ్మాయి రాధాదేవి!" అంది బామ్మగారు.

"ఓ! ఐయామ్ వెరీసారీ మిస్టర్ కృష్ణగారూ. ఇక్కడ డాక్టర్స్‌కు చాలా కాంపిటీషన్‌గా ఉందండీ! పేషెంట్స్‌ను ఓ పట్టాన మరో డాక్టర్ దగ్గిరికి రానివ్వరు! ఆఖరికి మెడికల్ కాలేజీ స్టూడెంట్సుగూడా తాము పెద్ద డాక్టర్లమంటూ పేషెంట్స్‌ను ఆకర్షిస్తున్నారంటే నమ్మండి!"

తల ఊపాను. "మరి మేం వెళ్ళివస్తాం బామ్మగారూ, డాక్టరుగారూ!" లేచాం.

"ఎక్కడికీ?" బామ్మగారు విచిత్రంగా మావేపు చూచింది.

"కాటేజీ తీసుకుంటాం!" అన్నాను.

"కాటేజీ? అదెందుకూ డబ్బు దండగ! మా వాడూ, ఇల్లూ, నేనూ ఉండగా మళ్లీ కాటేజీ తీసుకుంటారూ? బాగుంది మర్యాద! ఏంరా నరహరీ?" అంది బామ్మగారు.

నా గుండె గుభేలుమంది!

"అవునండీ కృష్ణగారూ! ఇది మీ ఇల్లే అనుకోండి. చెల్లాయీ రాధా! లోపలికి పదమ్మా! మీరీ రాత్రికి ఇక్కడ ఉండితీరాలి!" అన్నాడు నరహరి! అనడినే బామ్మగారు రాధను లోపలికి నెట్టుకు వెళ్లింది.

హతాశుణ్ణయి కుర్చీలో కూలబడ్డాను. . లోపలి నించి రాధతో మాట్లాడుతున్న నరహరి భార్యగారి గొంతుక కాబోలు వినిపిస్తోంది పెద్దగా!

"నా చిత్రాలు ఐదారుమార్లు చిత్రకళా ప్రదర్శనలపోటీలో బహుమతి పొందాయండీ!"

## ధర్మసందేహాలు

### సూర్యునికి దగ్గిరగా భూమి వేసవికాలంలో వస్తుందా శీతకాలంలో వస్తుందా?

సూర్యునిచుట్టూ భూమి తిరుగుతుందని మనకు తెలుసు. ఒక సంవత్సర కాలంలో ఈ ప్రదక్షిణను పూర్తిచేస్తుంది భూమి అనే సంగతికూడా మనకు తెలుసు. డిసెంబర్ నెలలో భూమి సూర్యునికి అతి సమీపంగా నడుస్తుంది. అంటే 91 కోట్ల 5 లక్షల మైళ్లు ఉంటుంది భూమి సూర్యుల మధ్యదూరం. జులై మాసారంభంలో వాటి మధ్యదూరం 94 కోట్ల 5 లక్షల మైళ్లు ఉంటుంది. అంటే భూమి సూర్యునికి దూరంగా ఉండే కాలం అది. ఉత్తరఖండంలో నివసిస్తున్న వాళ్లందరికీ ఈఅంశం ఆశ్చర్యజనకంగా తోస్తూంటుంది. సూర్యునికి అతి సమీపంగా భూమి పరిభ్రమిస్తున్న కాలంలోనే వాళ్లకు చలికాలం వాయువులు ప్రసరిస్తూండడమే వారి సంభ్రమానికి కారణం. వాళ్లకు మండువేసవి కాలంకూడా సూర్యునికి అతి దూరంగా భూమి పరిభ్రమిస్తున్నప్పుడే ఆరంభమౌతుంది. దక్షిణ ఖండంలోని ప్రజలకు ఈ అంశాలన్నీ సహజసిద్ధమైనవిగాకనిపిస్తాయి. వాళ్లకుశీతకాలం సూర్యునికి చాలా దూరంగా భూమి పరిభ్రమించే జులై నెలలో ఆరంభమౌతుంది. భూమి సూర్యునికి అతి దగ్గిరగా పరిభ్రమించ నారంభించే డిసెంబర్ నెలలో వేడిగాలులు వాళ్లకు వీవడ మారంభిస్తాయి.

### అడుగులు, గజాలపేర్లు ఎలా వచ్చాయి?

ఏదైనా దూరాన్ని కొలవాలంటే ఆదికాలంలో మానవుడు తన పాదాన్నిగాని, చేతినిగాని ఉపయోగిస్తూండేవాడు. మూరలు, అడుగులు అనే కొలబద్దలు చిరకాలంగా అమలులో ఉన్నట్లు అందరికీ విశదమే. అయితే ఒక్కొక్క వ్యక్తి పాదాలు, చేతులు ఒకే విడివిగలవిగా ఉండనందువల్ల అవి సిసలైన కొలబద్దలు కాలేకపోయాయి.

గజం అనే కొలబద్ద గురించి ఒక పురాణగాథ ఉంది. ఇంగ్లండురాజు హెన్రీ (ప్రథమ) తన చేతిని బుజానికి నిటారుగా చాచి తన ముక్కునించి చేతిబొటనవ్రేలువరకు ఉన్నభాగం ఒక గజం అని ఆయన నిర్ణయించాడు. అది రాజశాసనం అయింది. ఆయన కొలమానం ప్రకారం ఆ దూరం 36 అంగుళాలు ఉంది. దానికే గజం అని పేరు పెట్టారని చెప్పవచ్చు. మానవపాదం 12 అంగుళాలు ఉంటుంది. 12 అంగుళాలు ఒక అడుగు అయిందని చెప్పవచ్చు. ★

"అలాగా!" రాధ నీరసమైన గొంతుక.

రాత్రి భోజనాలయ్యాయి! నరహరిగారి శ్రీమతిని పిల్చుకుని రాధతోసహా నా దగ్గిరికి వచ్చారు.

"మా శ్రీమతి చిత్రకళ చూస్తారా?" అన్నాడు నా కేసి చూస్తూ.

'తప్పుతుందా మరి?' అని లోలోపల అనుకుని, "తప్పకుండా!" అన్నాను పైకి.

"ఆల్బం పేజీలు తిరగేస్తూ చూపిస్తున్నాడు నరహరి ఆవిడ, నరహరిభార్య వ్యాఖ్యలు చెబుతూంది.

"ఇది మైదానం!" అన్నాడో పిచ్చిగీతలబొమ్మ చూపిస్తూ.

"ఇది దేవి!" అందావిడ.

"మరి ఈ దేవికి కళ్ళూ కాళ్ళూ చేతులూ వగైరా లేమీ లేవేం?" అన్నాను ఆశ్చర్యంగా ఆ బొమ్మకేసి చూస్తూ.

నరహరిగారి భార్య నా కేసి మిర్రి చూసింది. ఆ చూపులో "నువ్వింకా బి. సి. లో ఏడి ఉన్నావే!" అనే భావం ఉంది!

"ఆధునిక చిత్రకళను గురించి మీకు పరిచయం ఉన్నట్టు లేదు! ఈ "దేవి" చిత్రానికే నాకు అంతర్జాతీయ చిత్రకళాపోటీలో ప్రథమబహుమతి వచ్చింది!"

"మరి కళ్ళు . . కాళ్ళు . . ." అన్నాను తడబడుతూ.

"పరిశీలించి చూడండి. ఎక్కడో ఓ చోట అవి ఉండకపోవు!" అంది.

"ఎక్కడో ఓ చోట ఉంటాయా కళ్ళూ! కాళ్ళూ!" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును! ఎక్కడ ఉండవలిసిన అవయవాలు అక్కడ ఉండకుండా చిత్రించటమే ఆధునిక చిత్రకళ లక్ష్యం! అదే అమూర్త చిత్రకళ! అదే నిజమైన కళ!"

నా తల తిరిగిపోతూంది.

"అమ్మాయీ, నరహరీ! ఇక వాళ్ళను పడుకోనీండి. ఉదయంనించీ ప్రయాణపుబడలికలో ఉన్నారు!" లోపలినించి బామ్మగారు హెచ్చరించారు!

"ఆల్‌రైట్! డాబామీద పడకలు వేయించాను!" అంది శ్రీమతి నరహరి

లోలోపల పొంగిపోయాను. డాబామీద మా పక్కలు వేసి, కనీసం ఇప్పుడయినా, నేనూ, రాధా ఏకాంతంగా కబుర్లాడుకోవచ్చు హుషారుగా డాబామీదికి వెళ్ళి, ఆరుబయట వెన్నెల్లో, వాలమీదున్న తెల్లటి రెండు పరుపులలో ఒకదానిమీద పడుకున్నాను.

"ఆడవాళ్ళు అతిత్వరగా స్నేహితులై పోతారు సుమండీ! మీ శ్రీమతీ, మా శ్రీమతీ కబుర్లలో పడిపోయారు." అంటూ నరహరిగారు వచ్చి, నా పక్కనవున్న పరుపుమీద వెల్లకితలా పడుకున్నాడు. హఠాత్తుగా కాల్‌గ్యాస్ పొయ్యిలోకి నెయ్యి విసిరివేసిన ట్లనిపించింది. అంత చక్కటి వెన్నెలా, రోహిణి కార్తెలో, మిట్టమధ్యాహ్నపు ఎండలా ఒళ్ళంతా పెటపెటలాడిస్తూంది!

"ఈ మధ్య లేనిపోని పరిశోధనలు ఎక్కువై పోయాయండీ!" అన్నారు నరహరి.

"ఊఁ!" మూలిగాను.

"ఈ మధ్య పేపర్లో ఓ వార్త పడింది, మీరు చూశారోలేదో. . ఓ జర్మన్‌డాక్టర్. . స్పెషలిస్ట్ ఓ కొత్తసిద్ధాంతం కనిపెట్టాడుట! కంటికీ, కంటికీ మధ్యగల కిటికీలాటి పొరనుతీసి, మరో కంటిలో అమర్చటంవల్ల, అంధులకు చూపు ప్రసాదించవచ్చు నట. . అసలీ పద్ధతికి నేను ససేమిరా ఒప్పుకోను. . కంటిలోని కొన్ని జీవకణాలు అతకటం ద్వారానూ, రెటీనాను శుభ్రపరచటం ద్వారానూ. . . . అసలు రెటీనాలో ఉండే డిఫెక్ట్ ఏమిటో. . ."

నిద్రరాకున్నా గుర్రు పెట్టసాగాను. . నేను మేలుకుని ఉన్నట్టు తెలిస్తే, బహుశా నరహరిగారు నా కంటిలోని "కిటికీ" తీసి మరో అంధుడికి అమర్చేస్తాడేమో తెల్లారేలోగా!

"నిద్ర పోయారా! ఊఁ!"

అంటూ గుర్రు పెట్టారు నరహరిగారు. . . "గారు" అన బుద్ధవడం లేదు.

* * *

తెల్లవారుఝామున బామ్మగారు, మెట్లమీద నుంచి కంచుగంటలా అరవటంతో మెలకువ వచ్చింది!

"అబ్బాయ్, కృష్ణమూర్తీ, సుప్రభాతం సమయమైంది! దేవుడిదర్శనానికి వెళ్ళరూ?"

ఆలయంలోనుంచి, మైక్సులో సుప్రభాతం వినిపిస్తూంది. . గబగబ దిగివచ్చి, డ్రెస్ చేసుకుని, ఆ సరికే తయారుగా ఉన్న రాధను పిల్చుకుని, అందరితోను వెళ్ళి వస్తామని చెప్పి బయటపడ్డాము. డ్రైవర్‌రాములును లేపి, కారు ఆలయం దగ్గిరికి తెమ్మని ( దాన్ని ఇప్పుడు స్టార్ట్ చెయ్యటానికై అరగంట నేను నెట్టాలి! ) చెప్పి, గబగబ వెళ్ళాం నేనూ రాధా! శ్రీ వెంకటేశ్వరుని దివ్యమంగళ విగ్రహాన్ని తనివితీరా దర్శించుకుని, భక్తితో నమస్కరించి, ఆలయం బయటికి వచ్చాం. దూరంగా ఓ ప్రక్కగా మా కారు ఉంది... హుషారుగా కారు దగ్గిరికి నడిచిన నేను షాక్ తిన్నట్లయ్యాను!

ముందు సీట్లో, స్టీరింగ్ ముందు రాములూ, అతగాడి ప్రక్కన నరహరి, అతగాడి ప్రక్కన ఇరుక్కుని మరో లావుపాటి, సూట్‌వాలా! వెనుకసీట్లో యథాప్రకారంగా

పచ్చగా

ఫోటో—వై. ఎ. కేశవరావు (గుంటూరు—2)



బామ్మగారూ కూర్చుని ఉన్నారు! ముచ్చెమటలు పోస్తున్న నా కేసి నవ్వుతూ చూస్తూ నరహరి అన్నాడు "ఈయనగారు డాక్టర్ వెంకటేశ్వరరావు! హార్ట్ స్పెషలిస్ట్!" ఆ వెంకటేశ్వరరావుగారు వళ్లికిలించి నమస్కారం చేశాడు.

"మా తోటికోడలి మనవరాలికి కంటికెక్కడో మద్రాస్‌లో ఏదో ఆపరేషన్ అయిందిట బాబూ కృష్ణమూర్తి! దానికేదో గుండెనొప్పి వస్తోందిట అరచూ! మీరటు గుడికి వెళ్లగానే, ఇటు దేవుడల్లే ఈ వెంకటేశ్వరరావుగారు వచ్చారు! సరే, ఎలాగూ మీ కారు వెడుతూనే ఉందికదా, మేమూ మద్రాస్ వెళ్లవచ్చుని, నేనే పిల్చుకు వచ్చాను వీళ్లని. . . కంటి ఆపరేషన్లకు కావల్సిన ఏవో వస్తువులూ, మందులూ కొనాలిట మా నరహరి. . అంత్లా ఇలా బయులుదేరి వచ్చేశాం!" అంది బామ్మగారు.

రాధకేసి చూశాను. . కళ్లు తేలవేసి ఉంది! ఈ సమయంలో, భూమి బద్దలై, ఈ కారు సమూలంగా పాతాళంలోకి దిగిపోకూడదూ?

"ఎక్కండి బాబూ! రామ్మా రాధా!"

రాధ పక్కన కూర్చుంటూ తలుపు దడాలున వేసుకున్నాను కోపంగా! ఎలాగో నెట్టకుండానే కారు స్టార్టయ్యింది!

"ఏమిటా శబ్దం?" కంగారుగా అడిగింది రాధ.

"వెనక మరో కారో, లారీయో వస్తోందేమో!" అన్నాను నిర్లిప్తంగా.

"ఊహూఁ! వెనక మనుషులు కూడా లేరు రోడ్డు కొసకంటూ!" అంది రాధ.

రాములు ఇకిలించాడు "మన కారుశబ్దమే చిన్నమ్మగారూ!" అన్నాడు.

"ఏమిటీ ఈ దడదడలు మన కారువా?" అన్నాను ఆశ్చర్యంగా. . ఏ పార్టు కాపార్టు ఊడిపోతూందేమో అన్న అనుమానం పీడిస్తోంది నన్ను!

"అవును బాబూ! అప్పుడప్పుడూ ఇలాగే శబ్దం వస్తుంది." అన్నాడు రాములు.

"బహుశా చెడిపోయేమందు!" అన్నాను కసిగా! బుర్రలో తళుక్కున మెరిసింది ఓ ఆలోచన.

"డాక్టరుగారూ! చిన్నమాట!" పిలిచాను.

నరహరి వెనక్కి మెడ తిప్పాడు.

"మరి మేం ముందుగా కంచికే వెడతాం! అక్కడో స్నేహితుణ్ని అర్జంటుగా కలియాలిరోజే!" అన్నాను.

నరహరి, వెంకటేశ్వరరావు ఇద్దరూ ఒకేమారు అరిచారు.

"నిజంగా?"

"నిజం!" ఒత్తి పలికాను.

"చూశారా! ఎంత తమాషాగా మన ప్రోగ్రాం ఏర్పాటైందో? వారం రోజుల్లో మా చెల్లాయిపెళ్లి జరగబోతూంది! నాలుగు కంచిపట్టుచీరెలు కొనుక్కు రమ్మని చెప్పారు మా వాళ్లు. అలాగే ముందు కంచికే వెడదాం!" అన్నాడు వెంకటేశ్వరరావు సంతోషంగా!

నా గొంతు, గుండెలోకి దిగిపోయింది!

"మా ఆవిడకి కూడా ఓ కంచిపట్టుచీరె కొనాలి. ." నరహరి అన్నాడు.

"భగవాన్! ఏడుకొండలవాడా! ఏమిటీ పరీక్ష?" లోలోపలే ఏడ్చాను.



మోడుగా ఫోటో—సి. ఎస్. రావు (భోపాల్)

రాధ వెనకసీటుకు జారగిలబడి కళ్లు మూసుకుని ఉంది. బహుశా నిస్పృహతోనో, విసుగుతోనో, వాడి వడలిన గులాబీలా ఉంది! కనీసం హృదయానికి హత్తుకుని, నాలుగు ఓదార్పు మాటలు చెప్పటానికి కూడా నోచుకోలేదేమో నేను?

వెంకటేశ్వరరావూ, నరహరీ తెగ వాదించుకుంటున్నారు. దిగువ తిరుపతిదేవస్థానం సత్రంముందునించి మలుపు తిరగబోయిన కారు, తక్కున ఆగిపోయింది!

"రాములుమామా! ఏమిటా అన్యాయం? నన్నిక్కడే పారేసి పోయారేం?" అంటున్నాడు చలపతి!

"ఇదేం మర్యాదయ్యా రాములూ? మా జేబుల్లో నాలుగు డబ్బులున్నాయి కాబట్టి, రాత్రి ఎలాగో తిండి తిప్పలూ తిని గడుపుకున్నామనుకో! లేకుంటే ఏమయ్యేది?" నిలవేశాడు సత్యనారాయణ. రాములు అయోమయంగా వెనక్కి తిరిగి నా కేసి చూశాడు!

*"నువ్వేదో కోడెలు పరిశీలిస్తుంటే, ఇక్కడేదైనా* కోడెలు కొంటావేమో ననుకున్నాను చలపతి! భూమి విషయం మాట్లాడుతూంటే, ఓ వంద ఎకరాలు ఇక్కడ కొంటావేమో అనుకున్నాం!" అన్నాను నేను అసలు విషయం దాటేస్తూ!

"ఛస్! పొగరుమోతు కోడెలు ఇక్కడివన్నీ! నిన్న అలా తోకమీద చెయ్యి వేశానో లేదో, నడ్డివిరిగేలా తన్నిందో ఆవు!" చలపతి చెప్పాడు.

"మండిపోయే ధరలండీ ఇక్కడ! ఒక్క సెంటు కూడా ఇక్కడ కొనలేం!" అన్నాడు సత్యనారాయణ. .

"పోనీ రాములూ కారు!" అరిచాను.

"మమ్మల్నీ రానీండి!" తోసుకువచ్చారు చలపతీ, సత్యనారాయణ.

"ఇదేం పాసెంజరుబస్సు అనుకున్నారా? రైలనుకున్నారా? అలా తోసుకువస్తే, ఇక్కడ సీటెక్కడుంది?" గట్టిగా కేక లేశాను. చటుక్కున వెంకటేశ్వరరావు కలగజేసుకున్నాడు. "మా ఇద్దరిలో ఒకరం వెనకసీట్లో సర్దుకుని కూర్చుంటే సరిపోతుంది లెండి!" అన్నాడు.

"వెనకసీట్లోనా?" ఆశ్చర్యంగా కోపంగా అరిచాను.

"ఫర్వాలేదులే బాబూ! మనం కాస్త సర్దుకుంటే పోదూ! నరహరీ, నువ్విలా రా!" బామ్మగారు వెంటనే ఒదిగింది ( అలా అనుకుంది! ) నరహరి వెనకసీట్లో కూర్చున్నాడు! చలపతి సత్యనారాయణ ముందుసీట్లో సర్దుకున్నారు!

"ఆ! అదీ! ఉయ్ మస్ట్ అడ్జస్ట్!" అన్నాడు వెంకటేశ్వరరావు! ఇది సర్దుకోవటమా?

ముందుసీట్లో రాములూ, రాములుఒడిలో వెంకటేశ్వరరావు, అతగాడి ఒడిలో సత్యనారాయణ, సత్యనారాయణకూ, కారుతలుపుకూ మధ్యలో ఇరుక్కుని చలపతీ ఉన్నారు! ఇటు చలపతితలా, అటు రాములు తలా కారు బయటే ఉన్నాయి!

వెనకసీట్లో బామ్మగారి ఒళ్లో నరహరీ, నరహరి ఒడిలో నేనూ ఉన్నాము. నన్నూ, డోర్‌నూ ఆసరాగా చేసుకుని రాధ కూర్చుంది. రాధతల అటూ, బామ్మగారి తల ఇటూ బయటికే ఉన్నాయి! కాళ్లదగ్గిర నరహరిగారి సూటుకేసు, మెడికల్ ఛెస్ట్!

కిటకిట లాడుతూ కారు బయలుదేరింది. . ఇలా మద్రాస్‌కూ, కంచికీ వెడితే, జనం మాకూ, కార్కుకూ టాటాకులు కట్టరూ? పైగా ఇంత రద్దీగా ఈ హనీమూన్ ట్రిప్?

రణగొణధ్వనిగా చలపతీ, సత్యనారాయణ వాదించుకుంటున్నారు కోడెలూ, భూములూ విషయమై!

"హార్ట్ డిసీజెస్ ఏవైనా ఉంటేనే, కళ్లజబ్బు వస్తుందండీ!" అంటున్నాడు డాక్టర్ వెంకటేశ్వరరావు. "ఆ మాటకొస్తే ఎనభైఆరు రకాల గుండెజబ్బులున్నాయి! అయితే ఇప్పుడే మిడిమిడి జ్ఞానం మెడికల్ కుర్రాళ్లంతా, డిగ్రీలు పుచ్చుకుని గుండెలో ఏ భాగంలో నొప్పి వచ్చినా, హార్ట్ ఎటాక్ అనేస్తున్నారు." ఇంకా ఏదో చెప్పబోతున్న వెంకటేశ్వరరావు మాటలకు అడ్డువస్తూ, నరహరి అరిచాడు.

"గుండెజబ్బులమాటేమోగానీ, గుండెజబ్బులకూ కంటిజబ్బులకూ లంకె ఉందంటే మాత్రం నేను ఛస్తే ఒప్పుకోను! గుండె గుండే, కన్నుకన్నే!"

"అదేమన్నమాట?" వెంకటేశ్వరరావు అడిగాడు వెనక్కి మెడ తిప్పి.

రాధకేసి చూశాను. చిరునవ్వుతో నా వేపు చూచింది! అది నవ్వులా లేదు! ఏడుపు వినిపిస్తూంటే, మనిషిముఖంలో కలిగేమార్పులా ఉంది!

హఠాత్తుగా రోడ్డుమీద దృష్టిసారించిన రాధ "అదిగో! ఎంత పెద్దమేకో చూశారా?" అంది పెద్దగా!

నవ్వాను. "అది పెద్దమేకకాదు రాధీ! నల్లఆవు! ఇటువేపు ఆవులు నల్లగా పొట్టిగా అలాగే ఉంటాయి!" అన్నాను.

"కాదు మేకే! నేను బాగా చూస్తేనూ." ఉక్రోషంగా అంది రాధ.

"ఉహూఁ! నీకు కళ్లు సరిగాలేవు!"

"డ్రైవర్! కాస్కో!" పొలికేక పెట్టాడు నరహరి హఠాత్తుగా! కంగారులో రాములు బ్రేకుకు బదులు ఆక్సిలేటర్ తొక్కేశాడు శక్తికొద్దీ. . .

కళ్లుమూసి తెరిచేలోగా కారు రోడ్డుపక్కకు దిగి. . దూరాన ఉన్న పెద్దమర్రిచెట్టు దగ్గిరగా పోయి. . . కదుగేటువారలో, కీచుమంటూ ఆగిపోయింది! కానీ చెట్టు బోదెకు తగిలి ముందు లైట్లు రెండూ చిత్తయిపోయాయి!

"అబ్బబ్బ! పొగరుపోతు కోడెలా ఏమిటా కారు తోలటం?" ఎంవలి డోర్ దానంతటదే తెరుచు కోవటంతో ముళ్లకంపల్లో పడ్డాడు కాబోలు, లేచి ఒళ్లు దులుపుకుంటూ అరిచాడు.

"కంగారులో ఆక్సిలేటర్ తొక్కేశాను. అరే ఇదేమిటి? మీరూ, కారు అంతా గిరగిర తిరుగు తున్నారు? నా బేబులో సర్బాసిల్ టాబ్లెట్ ఉంది, నా నోట్లో వెయ్యండి!" రాములు తల పట్టుకుని కింద గడ్డిలో కూర్చున్నాడు!

రెప్పపాటులో, నరహరి నా కాళ్లు తొక్కేస్తూ, రాధ కాళ్లదగ్గిర కూర్చున్నాడు! తన మోకాళ్లమీద కూర్చుని, రాధ కనురెప్పలు పెద్దవిగా వేళ్లతో పట్టుకుని కళ్లల్లోకి చూస్తున్నాడు!

"ఏయ్! మిస్టర్! ఏమిటిది?" గర్జించాను! అసలే కారు డాష్ ఇచ్చేస్తూంది కాబోలన్న కంగారులో ఒక్కచచ్చిపోయిఉన్న రాధ, నరహరి ఆలా తనమీదకు లంఘించడంతో, మరింతగా బేజారెత్తిపోయి, "బావా!" అంటూ నా చెయ్యి గట్టిగా పట్టుకుని ఏడుస్తూంది!

"ఉష్! మీరు రరవకండి! నిన్న నేను చెబితే నమ్మారుకారు! ఈ రోజు చూడండి ప్రత్యక్షంగా చూశాం!"

"ఏమిటి?" బాక్ డోర్ తెరిచి నరహరిని కిందికి నెట్టేస్తూ అరిచాను!

కింద తూలిపోకుండా డోర్ పట్టుకు నిల్చుంటూ సౌమ్యంగా అన్నాడు నరహరి. "అదే, ఆవును చూచి మేక అన్నారావిడ! లాంగ్‌సైట్! అంతేకాదు. ఆవిడ కళ్లల్లో పొరలుకూడా పుట్టాయి!"

"నీ మొహం! ముందుగా నీ కళ్లల్లో పొరలు తీయించుకో!" కోపంగా అరిచాను.

"ప్లీజ్! నా మాట నమ్మండి! ముందుగా ఆవిడకు ఆపరేషన్ చేయించండి త్వరలో. . లేకుంటే ఆవిడ కళ్లు పోతాయి!"

"నువ్వు ముందు నోరు మూసుకో. . లేకుంటే నీ ప్రాణాలే పోతాయి!" పిడికెళ్లు బిగించి, కిందికి దూకాను.

అందాకా సౌమ్యసిల్లినట్టు పడిఉన్న బామ్మగారు గట్టిగా అరిచిం . "నాయనా నరహరీ! కృష్ణమూర్తీ, ఊరుకోండి బాబూ!"

కిందికి దిగి, దూరంగా రోడ్డుమీద ఉన్న చెట్టు కింద నిల్చుని రాధ, ఇక ఆపుకోలేక కాబోలు వెక్కిళ్లు పెడుతూంది.

"చూశారా! నే చెబితే నమ్మారుకాదు! ఆవిడ కేదో హార్ట్‌డిసీజ్ ఉంది! ఆ ఏడవటం అదీనూ! అందేత కళ్లుకూడా ఎఫెక్ట్ అయినాయి!" వెంకటేశ్వరరావు అంటున్నాడు.

"ఆహా! బంగారంవంటి నేలండీ ఇది! పొగాకు భలే మజాగా పండుతుంది. ఎంచక్కా, ఎకరా నాలుగు వందల రూపాయలకు ఇచ్చేట్టయితే, ఓ వెయ్యి ఎకరాలు కొనేస్తును!" సత్యనారాయణ తనలో తను గొణుక్కుంటున్నాడు!

"ఛీ. . . ఏం మనుషులు? ఏం ప్రయాణం?" గబగబ రాధ పక్కకు వచ్చి నిల్చున్నాను.

దూరాన రోడ్డుమీద వేగంగా వస్తున్న ఆకారాన్ని చూడగానే, ప్రాణం లేచి వచ్చినట్లయింది.

"రాధా! ఏడవకు. ."

చెయ్యి ఊపాను. . కీచుమంటూ లారీ ఆగింది.

"ప్లీజ్ చాలా ప్రమాదంగా ఉంది పరిస్థితి. వెంటనే వెళ్లాలి. కాస్త జాలి చూపండి. . కావలిస్తే

> **నమ్మిక**
>
> మానవుల్ని నమ్మనివానికంటె నమ్మినవాడు తక్కువ తప్పులు చేస్తాడు.
>
> —వోకర్

పాతిక రూపాయలు ఇస్తాను!" అన్నాను. డ్రైవరూ, డ్రైవరుపక్కనున్న ఓనరూ, క్లీనరూ తలలు బయటికి పెట్టి తొంగిచూశారు.

"కారు ఆక్సిడెంటా?" అన్నాడు ఓనరు.

"ఊఁ!"

"ప్రాణాలు పోయాయా?" డ్రైవరు అడిగాడు.

"పోతున్నాయి!"

"ఎందరివి?" క్లీనరు అడిగాడు.

"మావి! ఇద్దరివి!"

క్షణకాలం మాకేసి అయోమయంగా చూసి, "సరే ఎక్కండి. కానీ ఇది నెల్లూర్ వెడుతూంది!" అన్నాడు డ్రైవరు.

"ఫర్వాలేదు. మేమూ అక్కడికే!"

"మరి మిగతావాళ్లు?" అనుమానంగా చూశాడు ఓనరు.

"ఎలాగో వస్తారులెండి. వాళ్లకు ప్రాణాపాయం ఏమీలేదు!" క్షణంలో లారీ బయల్దేరింది.

రాధ పక్కన నేను, నా పక్కన ఓనరు, ఓనరు పక్కన డ్రైవరు, అతగాడి పక్కన క్లీనరు. వెనకఉన్న లోడ్ ఏదో ఫర్టిలైజర్సులా ఉంది. అమోఘమైన సర్ఫేట్ వగైరాల తాలూకు ఘాటైన వాసన ముక్కులు బద్దలు కొడుతూంది!

ఓనరూ, క్లీనరూ డ్రైవర్ మీదుగా కీచులాడు కుంటున్నారు గ్రామ్యంలో!

"ప్రతి ట్రిప్పుకూ నేనూ వస్తాను రేపటినించీ! ఇలా రోజూ ఎంతమంది పాసెంజర్లను ట్రిప్పు ట్రిప్పుకూ ఎక్కించుకుని, ఎంత డబ్బు కాజేస్తున్నారో మీ రిద్దరూ?" అంటున్నాడు ఓనరు.

డ్రైవర్ ఎర్రగా చూస్తూ, నిర్లక్ష్యంగా జోరుగా డ్రైవ్ చేస్తున్నాడు. ఓనర్‌మీద అతగాడికున్న కోపంలానే, లారీ ఆ వేగానికి, గతుకుల్లో ఎగిరెగిరి పడుతూ, మూడు గడ్డిబండ్లనూ, రెండు జీపుకార్లనూ, ఆరు గేదెల్ని వెంట్రుకవాసిలో చిత్తు చెయ్యబోయి, తప్పిపోయి, వెళుతూంది!

నాకు కళ్లు తిరుగుతున్నాయి! కడుపులో తిప్పు తూంది. పరుగెడుతున్న పరిసరాలు కంటికి కనిపించటం లేదు. ఈ లారీ గమ్యం చేరుతుందా?

రాధకేసి చూశాను. కళ్లు మూసుకుని కూర్చుని ఉన్న ఆ తీరు చూస్తుంటే, బహుశా నాలాగే గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకుని ఉందనిపిస్తూంది.

ఎంచక్కా హాయిగా ఇంటిపట్టున్నే ఉండిఉంటే? ఉదయం వేడివేడి టిఫినూ, కాఫీ. మధ్యాహ్నం స్వీటూ, హాటూ! రెండు పూటలా అత్తయ్యచేతి షడ్రసోపేతమైన కమ్మని భోజనం! మధ్యమధ్యలో రాధతో సరస సల్లాపాలూ. . ఓహ్! ఏది హనీమూన్?

"రాధా!" దీనంగా పిలిచాను.

"నాథా?" నీరసంగా పలికింది.

"బాధ!"

"వ్యథ!"

పెద్దశబ్దంతో ఢామని ఆగింది లారీ.

"ఏమయింది?" ఓనర్‌గర్జన.

"టైర్ పంచరయింది!" సిగరెట్ తీసి ముట్టించుకుంటూ తాపీగా చెప్పాడు డ్రైవర్!

"స్పేర్‌టైర్ లేదూ?"

"ఊహూ!"

ఓనరూ, డ్రైవరూ, క్లీనరూ తిట్టుకుంటున్నారు.

కనిపించిన రిక్షాలో దూకాం నేనూ, రాధా!

దూరాన శ్రీరంగనాయకస్వామి ఆలయ శిఖరాలు కనిపిస్తున్నాయి!

"భగవాన్! ప్రాణాలతో మమ్మల్ని తెచ్చావ్ అంతే చాలు!" మనసారా నమస్కరించాను!

"ఇదేమిటి? ఏమయింది? హనీమూనేదీ? పిన్నిగా రేరీ? పదిహేను రోజులకు గానీ రామంటూ చెప్పి మర్నాడే వచ్చారేం?" వాకిట్లోనే అత్తయ్యా, మామయ్యా ప్రశ్నల వర్షం కురిపించారు! రిక్షాదిగి వచ్చిన రాధ, ఇక ఆపుకోలేకపోయిందేమో, వాకిట్లోనే బొళబొళ వాంతి చేసుకుంది! అత్తయ్య నా వేపు కొరకొర చూసింది. "ఉండవే తల్లీ. . ఇంత దిష్టి తీసిపోసి, ఓ నిమ్మకాయముక్క నోట్లో వేస్తాను, గదిలో పడుకోపో. . అనుకున్నంతా అయింది! శోభనం కాకుండానే, అమ్మాయికి వాంతులు. . ."

అత్తయ్యమాటింకా పూర్తి కానేలేదు. నా కడుపులో తిప్పింది. . బొళుక్కున వాంతి చేసుకున్నాను.

మామయ్య నా వేపు ఆశ్చర్యంగా చూశాడు.

"అవును మామయ్యా! శోభనం కాకుండానే రాధకు వాంతులూ. . నాకు కడు. . ."

నా మాట పూర్తి చెయ్యలేకపోయాను మళ్లీ వాంతి రావటంతో!

★